## AUTHOR PROFILE



**SRAVANTI KADIYALA**

She has 7 years of experience in teaching .A hardworking and would like to work in a lively environment where healthy talks happen. Loves travelling, cooking and lives with positive attitude towards life. She says 'I am enjoying working Toddlers at JGI.

© JGI Schools 2019

# Story 47

## అయ్యో పాపం

ఒక ఊరులో, ఒక అవ్వ, దారిలో నడిచివెళ్లే బాటసారులకు ఆహారము వండిపెడుతూ ఉండేది. మండువేసవి కాలములో ఒక రోజు మధ్యాహ్నం ఆరుగురు రైతులు వారి పంటలు విక్రయ నిమిత్తం అటు దారిన వెళుతూ అవ్వ ఇంటి వద్ద ఆగారు. వారికి ఆహారము వండుటకు అవ్వకు ఓపిక లేక ఇంటిపక్క స్త్రీల సహాయము తో వంట చేస్తున్న సమయంలో, ఇంటి పైకప్పు మీద ఒక పాము ఆహారము కోసం ప్రయత్నిస్తూ ఒక ఎలుకను చూసి బుసకొడుతూ విషము కక్కెను. ఎలుక అది గమనించి తప్పించుకుని పారిపోయింది. విషము అవ్వ వండిన ఆహారములో పడింది. అది తెలీక స్త్రీలు రైతులకు భోజనం వడ్డించారు. రైతులు అవి తిని చనిపొయారు . అప్పటి వరకు అభిమానించి ప్రేమించిన అవ్వను ఆ ఊరి ప్రజలు రాజు వద్దకు హత్య నేరము కింద అవ్వను తీసుకెళ్లారు. అవ్వ గురుంచి విచారించిన రాజు జరిగింది తెలుసుకుని, తీసుకుని వెళ్లిన వారిని బంధించారు. ఇదేమి న్యాయం అని వారు అడగగా రాజు ఇలా చెప్పారు. అవ్వ ప్రజా సేవలో తన మొత్తం జీవితం గడిపింది. ఆమె లేవలేని స్థితిలో కుడా పరోపకారం కోసం స్త్రీల సహాయం తీసుకుంది. అవ్వది కానీ ,స్త్రీలది కానీ తప్పులేదు.వారు నిస్వార్థంగా సేవ చేయాలనుకున్నారు. పాము తన ఆహారము నిమిత్తం విషం కక్కింది. పాముది ఆహార అన్వేషణ.

కానీ మానవులమై విచక్షణ వదిలి తన జీవితం అంతా ప్రజసేవలో గడిపిన అవ్వను ఇంత భయంకర ఆరోపణతో హింసిస్తున్న మీరు నేరస్తులు. పాప పుణ్యాల విచారణలో ఎలాంటి విచిత్రము ఐనా జరగవచ్చు.అవ్వ, స్త్రీలు ,పాము ఎలుక అందరినీ వదిలి 'నేరం' దూషించి ,ఆరోపించిన వారి ఖాతాలో చేరింది. ఎవరినైనా తిట్టటడం అక్రమంగ ఆరోపించడం చేయకూడదు.

© JGI Schools 2019

# AUTHOR PROFILE



**Ms. K.MANASA**
**M.B.A. Finance, M.Li.Sc**

Smt. K. Manasa was born in Malkajgiri, Hyderabad. She had her Schooling in ZPHS, HYD. She had done her Intermediate in St. Ann's Junior College, Mirjalguda and her B.Com in Railway Degree College, Tarnaka. She completed her M.Li.Sc,. In Madurai Kamaraj University, Chennai. She worked as a Social science and Telugu teacher for primary for five years.

After completing B.Li.Sc. In 2009 she started working as librarian. She is interested in reading books, listening music, painting etc. She is working as a librarian in JHCS, Shamirpet since 2015.

© JGI Schools 2019

# Story 48

## మలాలా స్టోరీ

పాకిస్తాన్లోని సాత్ వాలే అనే ఒక అందమైన ప్రదేశం. ఈ నగరము ప్రకృతి అందాలకు ప్రశాంతతకు మారుపేరు. అందుకే ఈ ప్రాంతాన్ని స్విట్జర్లాండ్ ఆఫ్ ద ఈస్ట్ అనేవారు. ఇక్కడ సంతాలి అనే ప్రాంతంలో, జియావుద్దీన్ అనే అతను బాలికల పాఠశాల నడుపుతూ ఉండేవాడు 1997జులై 12న మలాలా అనే కూతురు పుట్టింది. కానీ కొంతమంది లాగ జియావుద్దీన్ కూతురు పుట్టినందుకు బాధపడలేదు. అల్లారుముద్దుగా పెంచుకున్నాడు.

మలాలాకు చదువు అంటే చాలా ఇష్టం 2007 సంవత్సరంలో సంతాలీ పరిస్థితి మారిపోయింది. అప్పటివరకు ప్రశాంతంగా ఉన్న వాతావరణం మారిపోయింది. తాలిబన్ ఉగ్రవాదులు ఆక్రమించుకున్నారు. అప్పటివరకు ప్రశాంతంగా ఉన్న వాతావరణం తుపాకీ గుళ్ళతో మారుమోగింది. ఎవరైనా వారికి ఎదురు చెప్పిన వాళ్లను కాల్చి చంపేవారు. ఆ సమయంలో పిల్లలు టీవీ చూడటం, షాపింగ్ వంటివి చేయకూడదని రూల్స్ పెట్టారు.

కొంతకాలం తరువాత  వీడియో లో తాలిబన్ల నుండి ఒక వార్త వచ్చింది జనవరి 15 నుండి బాలికలను బడికి వెళ్లకూడదని ఆ వార్తను విన్న తర్వాత బాలికల పాఠశాలలో మూతపడ్డాయి సుమారుగా 5 0  వేల మంది బాలికల చదువు ఆగిపోయింది. కానీ జియావుద్దీన్ మాత్రం అలా చేయలేదు. మలాలాను ఇంటి దగ్గర ఉంచి చదివించాడు. అప్పటికి ఆమె వయసు 11 సంవత్సరాలు. “గుల్ మకాయ్” అనే పేరుతో బిబిసి చానల్ లో తాలిబన్ల వలన తాము పడుతున్న బాధల గురించి రాసింది మలాలా. తాలిబన్ల గురించి అలా చెప్పడం చాలా రిస్క్ అనే చెప్పాలి. దీని గురించి తాలిబన్లకు తెలిస్తే వీరికి నిర్దాక్షిణ్యంగా చంపేస్తారు. కానీ మలాలాను వాళ్ళ నాన్నగారు ఏమీ ఆపలేదు. తనలోని భావాలను వ్యక్తపరిచేందుకు పూర్తి స్వతంత్రం ఇచ్చారు. దీనిని చూసి ది న్యూయార్క్ టైమ్స్ వారు మలాలా గురించి ఒక డాక్యుమెంట్ తీశారు. దానిలో తాలిబన్ల దృష్టి మలాలా మీద పడింది. పాకిస్తాన్ ప్రభుత్వం తాలిబన్ల మీద దాడి చేయడం మొదలుపెట్టారు. ఈ ఆపరేషన్ పూర్తి కావడానికి కొన్ని రోజుల సమయం పడుతుంది. దానివలన సంతాలిని వదిలి వెళ్ళ వలసినదిగా హెచ్చరించారు. వారి కుటుంబం కూడా వదిలి వెళ్లిపోయారు.

మూడు నెలల తర్వాత తాలిబన్లు మళ్ళీ ఈ నగరానికి  చేరుకున్నారు. మొత్తం నగరమంతా మారుమోగింది ఉగ్రవాదులు దాడి చేయడం ప్రారంభించారు.

© JGI Schools 2019

మలాల వాళ్ళ నాన్నగారు అమెరికాతో కలిసి ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో పాల్గొని తాలిబన్లు వలన తాము పడుతున్న బాధల గురించి చర్చించారు. ఈ విధంగా ప్రపంచ వ్యాప్తంగా మలాలా పేరు మారుమ్రోగింది.

పిల్లలు ఎప్పటిలాగా పాఠశాలకు వెళ్ళడం ప్రారంభించారు మలాలా యధావిధిగా స్కూల్ బస్సులో వెళుతుంది. ఇద్దరు తాలిబన్లు బస్సును ఆపి ఇందులో మలాలా ఎవరు అని అడిగారు. మిగిలిన పిల్లలు మలాలా వైపు చూశారు. తాలిబన్లలో ఒకడు తన చేతిలో ఉన్న తుపాకి మలాల తలకు గురిపెట్టి కాల్చాడు మలాలా కుప్పకూలిపోయింది. మలాలా చనిపోయి ఉంటుందని భావించిన తాలిబన్లు వెళ్లిపోయారు. మలాలా వెంటనే పాకిస్తాన్ మిలిటరీ హాస్పిటల్ కి చేర్చారు. మలాల కోమాలోకి వెళ్లిపోయింది. అక్కడ కోలుకోక పోయింది తిరిగి ఇంగ్లాండ్ కి తీసుకొని వెళ్ళారు. తలకు ఎన్నో సర్జరీలు చేసిన తర్వాత తను కోమా నుండి బయటపడింది.

మలాలా 2013 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి సభలో పాల్గొని, అందరూ పుస్తకాలు పెన్నులు పట్టుకోండి, ఎవరికీ బాలికల చదువు గురించి, హక్కుల గురించి ప్రశ్నించే హక్కు లేదని ప్రశ్నించింది. మలాల, జియావుద్దీన్ కలిసి మలాల ఫండ్ స్థాపించారు పేద బాలికల కోసం కొంత ఫండ్ ఖర్చు పెట్టారు 2014 సంవత్సరంలో మలాలాకు నోబుల్ బహుమతి వచ్చింది అప్పటికి ఆమె వయసు 17 సంవత్సరాలు. చిన్న పిల్లల హక్కుల గురించి పోరాడి, అత్యంత చిన్న వయసులో నోబెల్ బహుమతి సాధించిన మలాలా చరిత్ర సృష్టించింది.

**"అంకురిత దీక్ష , అనిర్వచనీయమైన శ్రమ వలనే అసాధ్యం, సుసాధ్యం అవుతుంది".**

© JGI Schools 2019 

## AUTHOR PROFILE



**Mr. DEVARAPALLI SURESH KUMAR**
**B.Com, M.B.A (F), M.A (Telugu), T.P.T.**

Mr. D. Suresh Kumar worked as a Commerce & Telugu guest lecturer in Junior College in Khammam. He was also a training consultant in Computer Education Giripragna Govt Program collaboration with Institute for Electronic Governance Hyderabad. He received Best Training Consultant Award for imparting the Computer education to the tribal students in Bhadradri District. He has been working as a Telugu faculty in Jain Heritage a Cambridge School Shamirpet since 2016. He has a passion in singing and content translating.

© JGI Schools 2019

# Story 49

## స్నేహబంధం

కమల్, విమల్ ఇద్దరూ ప్రాణమిత్రులు. వారిద్దరూ చిన్నప్పటి నుండి స్నేహితులు. కలిసి పాఠశాలకు వెళ్ళే వారు, పాఠశాల నుండి ఇంటికి వచ్చిన తర్వాత కలిసి ఆడుకునేవాడు. కమల్ వాళ్లది పేద కుటుంబం. కమల్ వాళ్ళ అమ్మానాన్నలు పొలం పని చేసే వాళ్ళు. విమల్ వాళ్ళది మధ్యతరగతి కుటుంబం. విమల్ వాళ్ళ నాన్నగారు గ్రామీణ బ్యాంకులో ఉద్యోగం చేసేవారు. పాఠశాలకు సెలవు ఇచ్చినప్పుడల్లా కమల్, విమల్ వాళ్ళ ఇంటికి వెళ్ళి ఆడుకునేవాడు. ఇలా కొంతకాలం గడిచింది.

కమల్ పదవ తరగతి చదువుతున్న రోజుల్లో వాళ్ళ అమ్మకు సుస్తీ చేసింది. పెద్దాసుపత్రిలో చూపించడానికి వాళ్ళ దగ్గర అంత డబ్బు లేదు. అందుకే ఆమెను ఇంట్లోనే ఉంచి ఏవో పసరు మందులు ఇచ్చి సేవలు చేసేవారు.

ఒకరోజు కమల్, విమల్ యధావిధిగా పాఠశాలకు వెళ్లారు. వారి తెలుగు ఉపాధ్యాయులు పాఠం చెబుతూ ఉండగా, తరగతి గదిలోకి వారి ప్రధానోపాధ్యాయులు వచ్చి, కమల్ ను ఒకసారి నా ఆఫీస్ కు రమ్మని చెప్పండి అని చెప్పి వెళ్ళారు.

ప్రధానోపాధ్యాయులు నన్ను ఎందుకు పిలిచి ఉంటారు? అని అనుకుంటూ కమల్ ఆఫీస్ గదికి వెళ్ళి ఆయనను కలిసాడు. “సార్ ... నన్ను రమ్మన్నారట” అని అన్నాడు. "చూడు కమల్ మీ కుటుంబ పరిస్థితి నాకు తెలుసు. కానీ పదవ తరగతి పరీక్ష ఫీజు కట్టడానికి ఇంకా మూడు రోజులే గడువుంది. ఈలోపు ఫీజు కట్టకపోతే నిన్ను పరీక్షకు హాజరు కానివ్వరు గుర్తుంచుకో" అన్నారు ప్రధానోపాధ్యాయులు.

పాఠశాల వదిలిన తర్వాత అదే ఆలోచనతో ఇంటి వైపు నడిచాడు కమల్. ఏమిటి అలా ఉన్నావ్? అని విమల్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పకుండానే కళ్ళనీళ్ళు తుడుచుకుని ఇంట్లోకి వెళ్లి పోయాడు కమల్. కమల్ కు ఆ రాత్రి నిద్ర పట్టలేదు. అమ్మ ఆరోగ్యం బాగోలేదు. నాన్న పనిచేస్తే వచ్చే డబ్బులతో ఇల్లు గడవడమే చాలా కష్టంగా ఉంది. నేను పరీక్ష ఫీజు కోసం నాన్నని డబ్బులు ఎట్లా అడిగేది? అని ఆలోచిస్తూ ఉండి పోయాడు.

© JGI Schools 2019

ప్రొద్దున్నే పాఠశాలకు వెళ్లడానికి తయారై వచ్చాడు విమల్. అప్పుడే ముఖం కడుగుతున్న కమల్ చూసి ఏంటి నువ్వు ఇంకా రెడీ కాలేదా? అడిగాడు విమల్. నేను ఈరోజు నుంచి స్కూల్ కి రావడం లేదు సమాధానమిచ్చాడు కమల్. ఎందుకు? ఏమైంది? అని అడిగాడు విమల్. మారుమాట చెప్పకుండానే ముఖం తిప్పుకొని అక్కడి నుంచి వెళ్లిపోయాడు కమల్.

కమల్ ఎప్పుడూ అలా ప్రవర్తించలేదు ఏమైంది అతనికి ఆలోచనలో పడ్డాడు విమల్ . ఆ రోజు స్కూల్ కి వెళ్ళాడు కానీ పరధ్యానంగా ఉండిపోయాడు. బెల్ మోగింది పిల్లలందరూ లంచ్ కి వెళ్ళారు. విమల్ మాత్రం తను కూర్చున్న చోటనే ఉండిపోయాడు. తరగతిలోని విద్యార్థి ఒకడు విమల్ దగ్గరికి వెళ్ళి, ఏంటి భోజనం చేయవా? లే... లే... అన్నాడు. ఆకలిగా లేదు సమాధానమిచ్చాడు విమల్. ఏంటి మీ ఫ్రెండ్ కమల్ రాలేదా? అతను పరీక్ష ఫీజు కట్టలేదట అని చెప్పాడు.

విషయం తెలుసుకున్న విమల్ నేరుగా కమల్ వాళ్ళ ఇంటికి వెళ్ళాడు. అతనిని చూసిన కమల్ వాళ్ళ అమ్మగారు మంచం మీద నుంచి లేచి కూర్చుని, రా.... నాన్న విమల్ బాగున్నావా అని అడిగారు. బాగున్నాను ఆంటీ మీ ఆరోగ్యం ఎలా ఉంది అడిగాడు విమల్. అలాగే ఉందయ్యా సమాధానం ఇచ్చింది ఆమె. ఇంతకీ కమల్ ఎక్కడికి వెళ్ళాడు ఆంటీ..... వాడికి జ్వరం వచ్చింది అమ్మ. అడిగో ఆ మంచంలో పడుకున్నాడు వెళ్ళి చూడు అన్నదామె.

చెప్పిందే తడవుగా వెంటనే అతని దగ్గరికి వెళ్లాడు విమల్. ప్రతి విషయాన్ని నువ్వే కదా నాకు చెబుతావు. పరీక్ష ఫీజు కట్టలేదని నాతో ఎందుకు చెప్పలేదు అని అడిగాడు. కమల్ కంట నీళ్ళు తిరిగాయి పరీక్ష ఫీజు వెయ్యి రూపాయలు. అమ్మ ఆరోగ్యం బాగోలేదు. నాన్న కష్టపడితేనే ఇల్లు గడిచేది ఈ పరిస్థితుల్లో నేను చదువు మానడం తప్ప వేరే మార్గం లేదు. ఏం చేయాలి చెప్పు అన్నాడు కమల్. నువ్వేమీ బాధపడకు మనం రేపు పరీక్ష ఫీజు కడుతున్నాం అంటూనే అక్కడినుండి వెళ్ళిపోయాడు విమల్ .

మరునాడు పొద్దున్నే విమల్, కమల్ దగ్గరికి వెళ్ళి ఇలా అన్నాడు. నువ్వు త్వరగా రెడీ అవ్వు మనం ఈరోజు స్కూల్ కి వెళ్ళి, పరీక్ష ఫీజు కడదాం .

© JGI Schools 2019

ఆ.... పరీక్ష ఫీ జా? అంత డబ్బు నీకు ఎక్కడిది?ఆశ్చర్యంగా అడిగాడు కమల్. నేను దాచుకున్న డబ్బుల డిబ్బీ ఉందిగా! అంటూ తన వెంట తెచ్చిన డిబ్బీని తనకి చూపించాడు. కానీ... నువ్వు నీ పుట్టినరోజుకు సైకిల్ కొనుక్కోవడానికి దాచుకున్న డబ్బులు కదా ఇవి? బిగ్గరగా అన్నాడు కమల్. సైకిల్ ఏముందిలే ఈ పుట్టిన రోజు కాకపోతే వచ్చే పుట్టిన రోజుకి కొనుక్కుంటా అని చెబుతున్న విమల్ భుజం మీద చెయ్యి వేస్తూ, మంచిపని చేసావురా, దాచుకున్న డబ్బులు కూడా ఒక మంచి పనికి ఉపయోగిస్తున్న నిన్ను చూస్తుంటే నాకెంతో గర్వంగా ఉంది అని అన్నారు విమల్ వాళ్ళ నాన్నగారు. నాన్నగారు.... మీకు చెప్పకుండా డిబ్బీని తీసుకువచ్చినందుకు నన్ను కోపగించుకుంటారు అనుకున్నా. కోపం ఎందుకు నాన్న ఈ పని చేసినందుకు నేను నిన్ను అభినందిస్తున్నాను. ఆ... ఆ.. ముందు వెళ్ళి ఆ ఫీ ఏదో కట్టిరండి మరి.

మిత్రులిద్దరూ ఆనందంగా స్కూల్ కి వెళ్ళారు. విషయం తెలుసుకున్న ప్రధానోపాధ్యాయులు స్నేహితులంటే ఇలా ఉండాలని, మిత్రులిద్దరినీ అభినందించారు. విమల్,కమల్ ఇద్దరూ ఆ సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో మంచి విజయాన్ని సాధించారు. పాఠశాలకు మంచి పేరు తెచ్చారు.

**“ ఆపదల్లో ఆదుకొనేవాడే నిజమైన స్నేహితుడు”**

© JGI Schools 2019 

## AUTHOR PROFILE



**Mr. N.JANGA CHARY**
**B.F.A (Painting)**

Mr. N.Janga chary was born on 22.07.1983 in Mothkur, Yadhadri.

He had his schooling in Sidhartha gurukula vidyalayam, Mothkur.

He had done his intermediate in Shanthinekethan Junior college,Mothkur.and his degree in Potti sriramulu telugu university,Nampally.He had total 11 years of experience in various organisations.He got state level award in proffetional category (painting)2011.

His hobbies are reading books,listening music.He's working as a ART teacher in J.H.C.S,Shamirpet.since 2013.

© JGI Schools 2019

# Story 50

## మంచి మనసు

అనగనగా ఒక ఊరిలో చంద్రం అనే యువకుడు ఉండేవాడు అతనికి ఈత అంటే చాలా ఇష్టం ఊరి చివర ఉన్న నదికి వెళ్లి ప్రతిరోజు ఈతకొట్టి వస్తుండేవాడు అది ఊరిలో ఉండే నాగరాజు అనే కుర్రాడికి చంద్రానికి మధ్య ఒకసారి చిన్న గొడవ జరిగింది అప్పటి నుంచి ఇద్దరు ఎప్పుడూ ఎక్కడ ఒకరికి ఒకరు ఎదురుపడిన కోపంగా చూసుకునేవారు నాగరాజుకు ఈత రాదు. ఎలాగైనా చంద్రన్ లాగా తాను కూడా ఈత కొట్టాలని అనుకున్నాడు.

వీలైనప్పుడల్లా ఈత నేర్చుకోవడానికి వెళ్ళడం మొదలుపెట్టాడు. ఒకరోజు సాయంత్రం తన స్నేహితులతో కలిసి ఈత కొట్టడానికి నది కి వెళ్ళాడు. ఆ రోజు నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఇంత ఉధృతంగా ప్రవహిస్తున్న నదిలో ఈత కొట్టడం చాలా ప్రమాదం, అనుకుంటూ చంద్రం, అతని స్నేహితుడు ఇంటికి బయలుదేరాడు. ఇంతలో వారికి నాగరాజు ఎదురుపడ్డాడు. ఎప్పటిలాగే నాగరాజు, చంద్రం కోపంగా చూసుకుంటూ ముఖాలు తిప్పుకున్నారు.

నాగరాజు నది ఉధృతంగా ప్రవహిస్తుంది అనే విషయాన్ని గమనించకుండా నదిలో ఈతకు దిగాడు. నీరు వేగంగా ప్రవహిస్తుండటంతో నాగరాజు నదిలో కొట్టుకు పోసాగాడు. ప్రాణభయంతో రక్షించండి... రక్షించండి.... అని అరిచాడు. ఆ అరుపులు విన్న చంద్రం ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా నదిలోకి దూకాడు. నీటి ప్రవాహంలో కొట్టుకుపోతున్న నాగరాజు రక్షించి ఒడ్డుకు చేర్చాడు. తనని చంద్రం కాపాడినందుకు రెండు చేతులు జోడించి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపాడు నాగరాజు.

ఇంటికి వెళుతున్నప్పుడు...     చంద్రాన్ని అతని మిత్రుడు నువ్వు, నాగరాజు గొడవ పడ్డారు కదా,మరి అతన్ని రక్షించడానికి నీ ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా నదిలోకి దూకావు  ఎందుకు? అని అడిగాడు.అప్పుడు చంద్రం నాకు ఈత వచ్చి కూడా నా కళ్ళ ముందు ఈత రాని వాడు నీటిలో కొట్టుకు పోతుంటే చూస్తూ ఉండలేక పోయాను. ఒకవేళ అతనికి ఏదైనా ప్రమాదం జరిగితే? అతన్ని రక్షించే అవకాశం ఉండి కూడా రక్షించ లేక పోయాను అనే బాధ నన్ను జీవితాంతం వేధించే ది. ఆ బాధ భరించడం కన్నా కొద్ది నిమిషాల తెగింపు నయం కదా! పైగా శత్రువు అయినా సరే ప్రాణాపాయం లో ఉంటే రక్షించి తీరాలి అన్నాడు చంద్రం. అతడి మంచి మనసును మిత్రుడు అభినందించాడు.

**నీతి:శత్రువు అయినాసరే ఆపదలో ఉన్నప్పుడు రక్షించడం మానవ ధర్మం.**

© JGI Schools 2019

## AUTHOR PROFILE



**Mrs. GIRIJA KANAMALURU**
**MA, B.Ed**

Head of the Telugu department. 20 years of experience in teaching (8 years HOD). Learnt annamachaarya keertanas near annamachaarya project in Tirupati. Thought more values and behaviour towards society to many children. Won the best award in the teacher skills competition. Won many awards in sports field due to interest towards sports. Participated in NCC and NSS to C level. Thought Telugu alphabets in an easy manner to foreign students. Apart from being a teacher, trained the students for various celebrations held in schools.

© JGI Schools 2019

## STORY 51

## పొట్టి వాడికి పుట్టెడు తెలివి

సోమన్న భూస్వామి. అతనికున్న భూమిని పేదరైతులకు ఇచ్చి వాళ్లు దున్ని పండించే పంటలో సగం వసూలు చేస్తూ హాయిగా, శ్రమ లేకుండా కాలం గడుపుతున్నాడు. రోజు ఆ భూమి మీద షికారు చేస్తూ ఉంటాడు. ఏ రైతు బర్రె ఈనినా, ఎవరి చెట్టుకి మంచి పండు పండినా కానుకగా జున్ను పాలు, పళ్ళు సేకరిస్తూ ఉంటాడు.

సోమన్న భూస్వామి శ్రీమంతుడు కాబట్టి ఎప్పుడు ఎవరికీ ఎలాంటి అవసరం పడుతుందో అని అందరూ కానుకలు ఇస్తూ ఉంటారు. సోమన్న మాత్రం కాకికైనా మెతుకు రాల్చడు. అతని చేతి కింద ఒక కుర్రవాడిని పనికి పెట్టుకున్నాడు. వాడు పొట్టిగా ఉంటాడు. పొట్టిగాడా ! అని పిలిచి చాకిరి చేయించుకుంటూ ఉంటాడు. ఆ పొట్టి గాడికి కూడా కడుపునిండా ఎన్నడూ అన్నం పెట్టడు. కంటినిండా వాడిని నిద్రపోనివ్వడు.

ఒక ఉదయం సోమన్న పొలం గట్టు మీద పోతున్నాడు. ఒక పేద రైతు నమస్కారం చేసి, ఒక సంచిని కానుకగా అతని చేతిలో పెట్టాడు. కమ్మగా వండిన కోడి కూర, ఒక సీసాడు ద్రాక్ష రసం అందులో ఉన్నాయి. అందుకున్న ఆ సంచి మూతిని బిగించి, తాటి తో కట్టి, ఇటు అటు చూశాడు సోమన్న. దూరాన పొట్టిగాడు ఎండు పుల్లలేరుతూ కనపడ్డాడు.

'ఒరేయ్ పొట్టిగా ! ఇలా రా రా, ఈ సంచిని మా ఇంట్లో పెట్టు. పొరపాటున దాన్ని మాత్రం తెరవకు. అందులో ఒక పిట్ట ఉంది. సీసాలో విషం ఉంది. సంచి తెరిస్తే పిట్ట ఎగిరిపోతుంది. సీసా తెరిచావు అంటే ఆ విషపు ఘాటుకి తల తిరిగి పడిపోతావు' అని సంచి వాడి చేతికి ఇచ్చాడు.

ఆ సంచిని తీసుకువెళుతున్న పొట్టి గాడికి కాసింతసేపు చెట్టు నీడన కూర్చోవాలని పించింది. కూర్చున్నాక ఆ సంచిలో ఏముందో చూడాలని ఆసక్తి కలిగింది. సంచి తెరవగానే కమ్మని కోడి కూర వాసన వేసింది. కొంచెం రుచి చూస్తే ఏమైపోతుందని రుచి చూశాక తినకుండా ఉండలేకపోయాడు. అంతకూర కడుపునిండా తినేసాడు. సీసా మూత తీశాడు. ద్రాక్ష రసం త్రాగమని ఊరించింది. ఆగలేక ఆ రసాన్ని పూర్తిగా తాగేశాడు. ఇక కంటినిండా నిద్ర ముంచుకొచ్చింది. చల్లని నీడలో నిద్రపోయాడు.

© JGI Schools 2019

సోమన్న మధ్యాహ్నం ఇంటికి వెళ్ళాడు. ' నేను పంపిన సంచిని ఇవ్వు. కోడి కూర తిని, ద్రాక్ష రసం తాగుదాం' అన్నాడు భార్యతో ఆశగా. ఎవరూ ఏ సంచీని తేలేదని భార్య చెప్పింది. కోపం పట్టలేక పొట్టి గాడి కోసం వెతికాడు సోమన్న. చెట్టు కింద హాయిగా నిద్రపోతున్న వాడిని చూసి, కాలితో ఒక తన్ను గట్టిగా తన్ని, 'సంచి ఏదిరా' అన్నాడు. పొట్టి గాడు కళ్ళు నడుపుకుంటూ లేచి –

“అయ్యా ! సంచి మూత తెరిచాను కొంచెం. అందులోని పిట్ట తుర్రుమని ఎగిరిపోయింది “ అన్నాడు. మరి సీసా ? అని కోపంగా అడిగాడు సోమన్న. “పొరపాటు అయ్యింది. ఇక మీరు ఏమంటారో అని సిగ్గు వేసి, సీసాలోని విషయమంతా తాగేశాను. చావు కోసం ఎదురు చూస్తున్న” అన్నాడు పొట్టి గాడు. ఇక సోమన్న ఏమీ చేయలేక కుర్రవాడి చేతిలో ఓడిపోయినందుకు రుసరుసలాడుతూ వెళ్ళిపోయాడు.

**నీతి : తెలివి ఏ ఒక్కరి సొత్తు కాదు**

© JGI Schools 2019 